క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం



మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించాలని సూచిస్తున్న పీతల వాసు, చెన్నా జానకీరామ్

దాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ని గెలిపించాలంటూ 31వ వార్డులో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ఆదివారం ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు దొడ్డి బాపూ ఆనంద్ నేతృత్వంలో వార్డు పరిధి కృష్ణాగార్డెన్స్, దాబాగార్డెన్స్ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో గంటా శ్రీను, నాగరాజు, బాబూరావు, భవానీ, యాదవ సంఘం నాయకులు బొట్టా మహేష్, నొడగల కిషోర్, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేనిఫెస్టో గురించి వివరించండి..

వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలని మండల అధ్యక్షుడు పీతల వాసు, 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్ 29, 30, 37 వార్డుల పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆదివారం వివరించారు. ఈ మేనిఫెస్టోని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. నొల్లు పోతుస్వామి, డేవిడ్‌రాజు, కాసారపు వాసు, మీసాల అశోక్‌కుమార్, ఆకుల ఏసుబాబు, శ్రావణ్, ఆనంద్, రామరాజు, డాక్టర్ రమణ, రామచంద్రరావు, ఆదిలక్ష్మి, మణి, రోజా, శేఖర్, నొల్లు చంటి, ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్‌లీలా మహోత్సవంలో అన్నదానం



అన్నప్రసాదం వడ్డిస్తున్న వాసుపల్లి

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 39వ వార్డు కోటవీధిలో నిర్వహించిన శ్రీరామ్‌లీలా మహోత్సవంలో జాలరి కమ్యూనిటీ ఆహ్వానం మేరకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కాసారపు సత్యారావు, జాలరి కుల పెద్దలు కదిరి అప్పారావు, ప్రభాకర్, సీమెన్ శ్రీను, పార్టీ మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు

ప్రసూతి వైద్యుల నూతన కార్యవర్గం



గైనకాలజీ వైద్యుల నూతన కార్యవర సభ్యులు

మహారాణిపేట : అబ్‌స్టాటిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ విశాఖపట్నం (ఓజీఎస్‌వీ) 2024–25 సంవత్సరానికి నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగింది. డాక్టర్ వై.ఎల్.నరసింగరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత అధ్యక్షులు డాక్టర్ వి.సీతారామరాజు నుంచి డాక్టర్ వై.ఎల్.నరసింహారావు బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శిగా డాక్టర్ కిరణ్మయి గొట్టాపు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఓజీఎస్‌వీ ఆరాధ్య ఫెర్టిలిటీ సెంటర్‌తో కలిసి పీసీవోఎస్‌పై సైంటిఫిక్ ప్రోగ్రామ్ నిర్వహించారు. సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆర్.శశిప్రభ, డాక్టర్ బి.ఎస్.కృష్ణమ్మ, డాక్టర్ టి.రాధ, డాక్టర్ టి.పద్మావతి, ప్రసూతి వైద్యులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీరామనవమి ఉత్సవాలు

అల్లిపురం : మెయిన్‌రోడ్డులో గల బల్లిగిరి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం దత్తత దేవాలయం శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో 33వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు పచ్చిరిపల్లి రాము పాల్గొన్నారు. సుమారు 3 వేల మందికి అన్నదానం చేసినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.



బస్‌బేల ఆధునికీకరణ



అందంగా తీర్చిదిద్దిన సాగర తీరంలోని గోకుల్ పార్క్



జగదాంబ జంక్షన్ బస్టాప్ ఆధునికీకరణలో మేయర్ హరి వెంకటకుమారితో వాసుపల్లి (ఫైల్)

నిరంతరం ప్రజల్లోనే..



రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీకి చెందిన ప్రజాప్రతినిధులు ఐదేళ్ల నుంచి ప్రజలతోనే మమేకమయ్యారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా దాదాపు రెండేళ్ల నుంచి ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలు స్వయంగా తెలుసుకోవడం రాజకీయ **చరిత్రలోనే ప్రథమం**. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల **అమలు తీరుతె**న్నులు తెలుసుకుంటూ ప్రభుత్వం తరపున వారికి ఎంత మేర లబ్ధి చేకూరుతుందో వివరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. లబ్ధిదారులకు ఏ పథకం ద్వారా ఎంత మేర లబ్ధి కలిగిందనే వివరాలను తెలియజేస్తూ కరపత్రాలను ముద్రించి, ఈ పథకాలు అందుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకోవడంతో పాటు లోటుపాట్లు ఉంటే వెంటనే పరిష్కరించిన ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కింది.

- జగనన్న ప్రభుత్వ హయాంలో 'గడప గడపకు వైఎస్సార్‌సీపీ'
- లోటుపాట్లు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారం
- దక్షిణ ప్రజలతో మమేకమై నిరంతర సేవలందిస్తున్న వాసుపల్లి
- ఐదేళ్లుగా పత్తా లేని టీడీపీ నాయకులు
- **ఎన్నికల వేళ ఓట్ల కోసం పాట్లు**



జంక్షన్ల ఆధునికీకరణ

దాబాగార్డెన్స్ : రాజకీయ, చారిత్రక ప్రాధాన్యం గల దక్షిణ నియోజకవర్గం గతానికి భిన్నంగా ఇప్పుడు ఎంతో అభివృద్ధికి నోచుకుంది. గతంలో ఈ ప్రాంతాన్ని ఏ నాయకుడు పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసినట్లే ఈ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేశారు. ఈ నియోజకవర్గంలో సింహభాగం పాతనగరం పరిధిలోకి వస్తుంది. వన్‌టౌన్‌గా పిలవబడే ఈ ప్రాంతం పేరుకు తగ్గట్లే ఎటువంటి అభివృద్ధికి నోచుకోక పురాతన కట్టడాలు, ఇరుకు రహదారులు, శిథిలమైన కాలువలతో గందరగోళంగా ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అటువంటి అన్ని సమస్యలకు చెక్ పెట్టింది. జగదాంబ నుంచి వన్‌టౌన్ వరకు రహదారులు విస్తరించారు. నియోజకవర్గంలోని వార్డులన్నింటినీ దాదాపు రూ. 2 వేల కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేశారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల **కష్టసుఖాల్లో పాలు పంచుకునేవారు. సీఎం జగన్ ఆదేశాలతో గడప గడపకు మన ప్రభుత్వం కార్య**క్రమం ద్వారా నియోజకవర్గం అంతా పర్యటించి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పక్కాగా అర్హులకు అందుతున్నదీ లేనిదీ పర్యవేక్షించారు. దీంతో నియోజకవర్గంలో అర్హులందరికీ న్యాయం జరిగింది.

గతంలో జన్మభూమి కమిటీ సభ్యులే బాగుపడ్డారు అనే మాట నియోజకవర్గంలో ఎక్కడా వినిపించడంలేదు. సీఎం జగన్ అందరికీ మేలు చేస్తాడు అని పేదలు చెప్పుకుంటున్నారు. ఇక్కడ అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం జగనన్న ప్రభుత్వం దాదాపు రూ. 4 వేల కోట్లకు పైగా ఖర్చు చేసింది. ఆ వివరాలను కరపత్రాల ద్వారా వాసుపల్లి ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించారు. ఏడాదిలో 170 రోజులకు పైగా వార్డు పర్యటనలు.. ఐదేళ్లలో సుమారు 850 రోజులకు పైగా ప్రజలతో మమేకమై.. ఐదేళ్లలో 200 రోజులకు పైగా ప్రజాదర్బార్‌లు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. మిగిలిన రోజుల్లో వార్డు పర్యటనలు చేశారు. నియోజకవర్గ పరిధి 73 సచివాలయాల్లో గడప గడపకు కార్యక్రమాన్ని గత ఏడాది మార్చిలో పూర్తి చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోనే త్వరగా పూర్తి చేసిన వారిలో వాసుపల్లి రెండవ స్థానంలో నిలిచారు.

26,650 మందికి సొంతిళ్లు అందజేత..

జగనన్న పాలనలో నియోజకవర్గంలోని 26,650 పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరింది.16,245 కుటుంబాలకు సెంటు (48 గజాలు) భూమి చొప్పున ఒక్కో కుటుంబానికి కేటాయించారు. అంతే కాక లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ కూడా జరిగింది. ఈ ఇళ్ల స్థలాలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.285 కోట్ల 79 లక్షలు కేటాయించింది. అలాగే నియోజకవర్గంలోని 8,316 మందికి టిడ్కో ఇళ్ల కేటాయించారు. టిడ్కో ఇళ్లకుగాను ప్రభుత్వం రూ.34 కోట్ల 3 లక్షలు ఖర్చు చేసింది. ఇళ్ల స్థలాలు ఉండి ఇంటిని నిర్మించుకునే 2,089 మందికి బీఎల్‌సీ స్కీమ్ కోసం రూ. 51 కోట్ల 30 లక్షలు కేటాయించారు. దశాబ్దాలుగా నెరవేరని సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది.

ముస్లింల అభివృద్ధికి..

పాతనగరంలో శతాబ్దాలుగా ముస్లింలు ఈ ప్రాంత హిందువులతో మమేకమై జీవిస్తున్నారు. గత ప్రభుత్వాలు వారి సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. జగనన్న ప్రభుత్వం మాత్రం ముస్లింల కోసం కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించింది. మసీదుల అభివృద్ధికి లక్షలాది రూపాయలు కేటాయించారు. 30వ వార్డులో అంగటిదిబ్బ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల అనంతరం రూ.50 కోట్లకు పైగా విలువైన 5 ఎకరాల స్థలం కేటాయింపు జరగనుంది. జీవీఎంసీ 37వ వార్డు బీచ్‌రోడ్డులో గల శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.కోటి 90 లక్షల కేటాయింపులు జరిగాయి.

అభివృద్ధికి నిదర్శనమే వైఎస్సార్‌సీపీలో భారీ చేరికలు..

దక్షిణ నియోజకవర్గంలోని జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమం ఈ ఎలక్షన్ సమయంలో చేరికల రూపంలో కొట్టొచ్చినట్లు కనబడుతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలోనూ లేనన్ని చేరికలు దక్షిణలో సాధ్యమైంది. దీనికి కారణం జగనన్న అందజేస్తున్న సంక్షేమాన్ని తుచ తప్పకుండా అర్హులకు చేరవేయడంలో వాసుపల్లి నిబద్ధతతో పని చేస్తుండడంతో వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారు.



జైల్‌రోడ్డు ప్రాంతంలో అభివృద్ధి చేసిన రహదారి



నాడు–నేడులో జీవీఎంసీ స్కూల్ ఆధునికీకరణ



హెరిటేజ్ బిల్డింగ్ టౌన్ హాల్ ఆధునికీకరణ



కోట్లాది రూపాయలతో కేజీహెచ్ ఆధునికీకరణ

నియోజకవర్గంలో అభివృద్ధి ఇలా..

- రూ.600 కోట్లతో అండర్ గ్రౌండ్ కేబులింగ్ (ఏపీఈపీడీసీఎల్)
- రూ.500 కోట్లతో కింగ్ జార్జి ఆస్పత్రి, ప్రభుత్వ విక్టోరియా (ఘోషాస్పత్రి) ఆసుపత్రి కార్పొరేట్ తరహాలో ఆధునికీకరణ
- రూ.250 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు
- రూ.152 కోట్లతో ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ
- ఫిషింగ్ హార్బర్‌లో గత ఏడాది జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన 52 బోట్ల యజమానులకు నష్టం జరిగిన 72 గంటల్లోనే రూ.7 కోట్ల 20 లక్షల ఆర్థిక సాయం
- రూ.100 కోట్లతో పైగా పోర్టు కాలుష్య నివారణ చర్యలు
- రూ.100 కోట్లతో జగదాంబ జంక్షన్ నుంచి పాతపోస్టాఫీస్ వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ, షాప్స్ కోల్పోయిన వారికి 1:4 నిష్పత్తిలో టీడీఆర్ అందజేత
- రూ.20 కోట్లతో నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా 12 స్కూల్స్ ఆధునికీకరణ
- రూ.11 కోట్లతో సత్యనారాయణస్వామి ఆలయానికి పూర్ణామార్కెట్ నుంచి ఘాట్‌రోడ్డు నిర్మాణం
- రూ.11 కోట్ల 2 లక్షలతో సీహార్స్ జంక్షన్, చిలకపేట ఏరియాలో టిడ్కో ఇళ్ల నిర్మాణం
- రూ.10 కోట్లతో 4 వైఎస్సార్ అర్బన్ క్లినిక్స్ ఏర్పాటు
- రూ.9 కోట్లతో క్లోజ్డ్ కాంపాక్షన్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ (చెత్త తరలింపు కేంద్రం) పునరుద్ధరణ
- రూ.9 కోట్లతో హెరిటేజ్ బిల్డింగ్స్ టౌన్‌హాల్, ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ పునఃనిర్మాణం
- రూ.7 కోట్లతో 12 చోట్ల బస్‌బే నిర్మాణాలు
- రూ.6.5 కోట్లతో మోడ్రన్ కార్ పార్కింగ్ (100 కార్లు)
- రూ.3 కోట్ల 90 లక్షలతో రామకృష్ణా రైతుబజార్ ఏర్పాటు
- రూ.2.50 కోట్లతో జగదాంబ జంక్షన్‌లో క్లాక్ టవర్ నిర్మాణం
- రూ.కోటి 82 లక్షలతో హాకర్స్ జోన్ ఏర్పాటు
- రూ.3 కోట్లకు పైగా 333 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ అందజేత
- రూ.3 కోట్లకు పైగా సొంత నిధులతో వేలాది మంది పేదలకు ఆర్థిక సహాయం

నాన్‌లోకల్ ట్యాగ్‌తో వంశీకృష్ణ ఎదురీత..

దక్షిణ నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజలకు అందుబాటులో ఉండరు. ఆయనను కలవాలంటే అతని పీఏ, లేదంటే అనుచరులను ముందుగా ప్రసన్నం చేసుకోవాలి. వారు దయ తలిస్తేనే వంశీకృష్ణను ఎవరైనా కలిసే అవకాశం ఉంటుంది. స్థానికుడు కాడనే ముద్ర పడిన ఆయన ప్రచారంలో నిర్లిప్తత కనిపిస్తోంది. కోరిన చోట సీటు రాకపోవడం వల్ల తప్పనిసరి పరిస్థితుల్లో దక్షిణలో పోటీ చేస్తుండడం.. నియోజకవర్గ సమస్యలపై పెద్దగా అవగాహన లేకపోవడంతో తూతూ మంత్రంగా ప్రచారం చేస్తున్నారు. ఆయన నాన్‌లోకల్ అని ఆయన పార్టీ వారే చెవులు కొరుక్కుంటున్నారు. స్థానికుడు కాని వ్యక్తికి టికెట్ ఇస్తే ఏం లాభమంటూ ప్రెస్‌మీట్లు పెట్టిన మహ్మద్ సాదిక్, మూగి శ్రీనివాసరావు లబోదిబోమన్నారు. అలాంటి నాయకుడు తమకేం మేలు చేయగలడని ప్రజలు కూడా పెదవి విరవడం ఇక్కడ కొసమెరుపు.

సమాజ సేవకురాలు రమాదేవికి కన్నీటి వీడ్కోలు



చెక్కా రమాదేవి (ఫైల్)

మహారాణిపేట : సమాజ సేవకురాలు, రచయిత్రి చెక్కా రమాదేవికి కళాకారులు, సమాజ సేవకులు, అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఎంవీపీ కాలనీలో ఉన్న ఇంట్లో శనివారం తెల్లవారు జామున ఆమె గుండెపోటుతో మరణించిన విషయం విదితమే. ఆమె భౌతిక కాయానికి కుటుంబ సభ్యులతో పాటు నగరంలోని కళాకారులు నివాళులు అర్పించారు. ఆమెతో ఉన్న అనుబంధాన్ని తలచుకొని కన్నీళ్లు పెట్టుకున్నారు. చారిటీ బాక్స్ ద్వారా ఎంతో మంది పేదలకు సేవ చేశారు. ఒక మార్గదర్శకురాలిగా ఉండేవారు. చారిటీ బాక్స్ ప్రతినిధులు ఆమెభౌతిక కాయానికి నివాళులర్పించారు. తన భౌతిక కాయం కూడా వృథాగా పోకూడదన్న ఉద్దేశంతో ముందుగానే సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్‌కు డొనేట్ చేశారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాయత్రి మెడికల్ కళాశాలకు భౌతికకాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు కన్యాకుమారి, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ప్రజా గాయకుడు దేవిశ్రీ, మహ్మద్ ఖాన్, లెఫ్టినెంట్ లోకేష్, పల్లా వెంకటేష్ మాస్టర్, చారిటీ బాక్స్ ప్రతినిధులు మదీనా బీబీ, సూర్యకళ, భారతి, హలీమ్ బాష, కొంతం శివాజీ ప్రసాద్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



రమాదేవి పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగిస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గెలవాలని ప్రార్థనలు

అల్లిపురం : ఈల్ షద్దాయి ప్రార్థన కేంద్రం పాస్టర్ కుమార్ ఆహ్వానం మేరకు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ ఆదివారం కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు ఎంపీ బొత్స ఝాన్సీ గెలవాలని పాస్టర్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పాస్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని విద్యార్థులకు వాసుపల్లి గణేష్‌కుమార్ తన కళాశాలలో ఉచితంగా విద్యనందిస్తూ, సొంత నిధులతో అనేక మంది రోగులకు ఆర్థిక సహాయం అందించారన్నారు. ఇటువంటి గొప్ప లక్షణాలు కలిగిన ఆయనను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నీలాపు రమణారెడ్డి, ప్రచార కార్యదర్శి పాల శ్రీహరిరెడ్డి, బొడ్డేటి ప్రసాద్, వై.చిన్నమ్ములు, పాల్తేటి ఊర్వశి, కణితి బ్రహ్మం, కొడమంచిలి శ్రీను, పిల్లి శివ, శరగడం సతీష్, శరగడం సాయి తదితరులు పాల్గొన్నారు.



వాసుపల్లి గెలుపు కోరుతూ ప్రార్థన చేస్తున్న పాస్టర్ కుమార్ తదితరులు

సర్వమతాల నిలయం దక్షిణం..

సర్వమతాలకు నిలయం దక్షిణ నియోజకవర్గమని ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. గుడ్ సమారిటన్ ఇవాంజికల్ మినిస్ట్రీస్ చర్చి ఆహ్వానం మేరకు వాసుపల్లి ఆదివారం హాజరై ప్రార్థనలు చేశారు. చర్చి ఫాదర్ పి.సైమన్ ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. మతం పేరుతో అల్లర్లు సృష్టించే బీజేపీతో జతకట్టిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో గాలి పార్వతి, వాసుపల్లి ధనరాజు, కొండబాబు, లింగం శ్రీను, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికల జోరు



34వ వార్డు టీడీపీ, జనసేన నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్



అంజుమన్ రజాయి గౌస్ కమిటీ సభ్యులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వాసుపల్లి



పార్టీలో చేరిన 33వ వార్డు యువతతో వాసుపల్లి



38వ వార్డు టీడీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వాసుపల్లి

అల్లిపురం : జీవీఎంసీ 33వ వార్డుకు చెందిన యువత ముఖ్యమంత్రి జగన్ విధి, విధానాలు నచ్చి పార్టీలో చేరారు. ఆదివారం ఉదయం వార్డు నాయకుడు బొడ్డేటి ప్రసాద్ ఆధ్వర్యంలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నీలాపు రమణారెడ్డి, ప్రచార కార్యదర్శి పాల శ్రీహరిరెడ్డి, వై.చిన్నమ్ములు, పాల్తేటి ఊర్వశి, శివ, కణితి బ్రహ్మం, కొడమంచిలి శ్రీను, పిల్లి శివ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ సీనియర్ నేతలు..

38వ వార్డు బురుజుపేటకు చెందిన వార్డు అధ్యక్షుడు సన్యాసిరావు సమక్షంలో వార్డు నేతలు వాసుపల్లి రాజు, చిన్నికృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం వార్డుకు చెందిన 30 మంది టీడీపీ సీనియర్ నాయకులు కె.అప్పలరాజు, కె. హరికృష్ణ, కాశీ ప్రసాద్, కె. సన్యాసిరావు, సింహాచలం, దివాకర్, నవీన్, యశ్వంత్, సురేష్, శ్రీను, వెంకటరెడ్డి తదితరులు పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు.

30వ వార్డు నుంచి..

వార్డు కార్పొరేటర్ కోడూరి అప్పలరత్నం, మైనార్టీ సెల్ కార్యదర్శి మహ్మద్ గౌస్ మొయిద్దీన్ ఆధ్వర్యంలో వార్డు నాయకులు దళమంతుల మాణిక్యాలరావు, సత్యనారాయణ సమక్షంలో కుమ్మరవీధికి చెందిన అంజుమన్ రజాయి గౌస్ కమిటీ సభ్యులు పార్టీలో చేరారు.

32వ వార్డు నుంచి..

వార్డు మహిళా అధ్యక్షురాలు వాసుపల్లి బంగారమ్మ, గరికిన యల్లాజీ సమక్షంలో వార్డు యూత్ అధ్యక్షుడు కోటి ఆధ్వర్యంలో 32వ వార్డు జనసేన యువత పార్టీలో చేరారు. వారిని వాసుపల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

34వ వార్డు నుంచి..

వార్డు నాయకుడు పుక్కళ్ల అప్పన్న ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి సేవా సంఘం టీడీపీ, జనసేన పార్టీలకి చెందిన 60 మంది నాయకులు పార్టీలో చేరారు.

డాక్టర్ హానిమన్ జయంత్యుత్సవం



హానిమన్ జయంతి కార్యక్రమానికి హాజరైన హోమియో వైద్యులు

మహారాణిపేట : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్ విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ 269వ జయంతి ఆదివారం నిర్వహించారు. ఐఐహెచ్‌పీ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి హానిమన్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమియో వైద్యం ద్వారా కఠిన వ్యాధులను నయం చేసినప్పుడే ప్రజలు ఈ వైద్య విశిష్టతను గుర్తిస్తారన్నారు. సభాధ్యక్షత వహించిన విశాఖ అధ్యక్షుడు డాక్టర్ పి.రాఘవేంద్రరావు హానిమన్ ప్రతిపాదించిన సిద్ధాంతాలను అనుసరించాలని వైద్యులకు సూచించారు.అనంతరం వైద్యులు బి.లిఖిత, వి.సి.సౌజన్య, బి.వి.అభిలాష్ హానిమన్ మెగా క్విజ్ నిర్వహించారు. వైద్యులు ఎం.శివకాంతి, రాజా శ్రీకాంత్, ఎస్. సుధాకర్, మహారాజా హోమియో వైద్య కళాశాల, నెల్లిమర్ల అధ్యాపకులు డాక్టర్ బసుదేవ్‌పతి, డాక్టర్ పి.సుధాకర్, డాక్టర్ వి.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.